తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం
సూర్యాపేట
యాద్రాద్రి భువనగిరి
మంగళవారం
02 డిసెంబర్ 2025
పేజీలు : 8
Follow :



# సర్పంచ్ అభ్యర్థుల కోసం నేతల కుస్తీ పట్లు

- ❑ డబ్బుకూ విధేయతకూ ప్రాధాన్యత డబ్బు తో పాటు
- ❑ గ్రామస్థుల మద్దతు ఉండాలి
- ❑ నాయకులకు విదేయుడై ఉండాలి




**పెనుబల్లి, డిసెంబర్ 1(జనంసాక్షి):** స్థానిక సంస్థల్లో అభ్యర్థుల ఎంపిక నేతలకు తలనొప్పిగా మారింది,గెలిచే అవకాశాలతో పాటు విధేయతను కూడా అధినాయకత్వం చూసుకోవలసి వస్తోంది,వీటికి తోడు డబ్బు మరో ప్రధాన సమస్య,పోటీ చేసే వారికి ఆసక్తి ఒక్కటే ఉంటే సరిపోదు, టికెట్ ఖరారు చేసే అధినాయకత్వం మన్ననలు కూడా ఉండాలి, గ్రామాలలో డబ్బు ఖర్చు పెట్టే దైర్యంసాహసం ఉండాలి, అభ్యర్థికి ఆసక్తి ఉంటే అధినాయకత్వానికి విధేయత కావాలి,ఈ రెండూ పొసిగితే డబ్బు ఉందా లేదా కూడా చూసుకుంటున్నారు, విధేయత కలిగిన అభ్యర్థులకు డబ్బు ఉండదు,ఈ సందర్భంలో ఈ రెండింటి మధ్య సమతూకం కుదరడం లేదు,అభ్యర్థి విధేయతకు ఎందుకంత ప్రాధాన్యతంటే, కొన్ని గ్రామాల్లో స్థానిక ప్రజా ప్రతినిధిని నామమాత్రంగా ఉంచి పెత్తనం చెలాయించే ఆధిపత్య వర్గాలు కూడా ఉంటాయి, గ్రామాల్లో జరిగే అభివృద్ధి పనుల నిధుల చెల్లింపుకు చెక్ పవర్ కూడా సర్పంచి చేతిలోనే ఉంటుంది, మొత్తంగా అభ్యర్థుల ఎంపిక కోసం గ్రామాల్లో నేతల కుస్తీ పట్లు కనిపిస్తున్నాయి, దీంతో గ్రామాల్లో అలకలు, బుజ్జగింపుల పర్వం కొనసాగుతోంది. పోటీ చేసే ఆసక్తి ఉన్న అభ్యర్థులు మద్దతుదారులను కూడగట్టుకునే పనిలో ఉన్నారు, మద్దతుదారులతో అధినాయకత్వం ఆమోదం కోసం నియోజకవర్గ కేంద్రాలకు పరుగులు పెడుతున్నారు, కొన్ని గ్రామాల్లో ఇంత పోటీ కనిపిస్తున్నా మరికొన్ని గ్రామాల్లో అభ్యర్థులు దొరక్క స్థానిక నాయకులు వీధులెమ్మట తిరిగే దృశ్యాలు కూడా కనిపిస్తిన్నాయి.



## రామన్నపేట కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా గరిక సత్యనారాయణ

**రామన్నపేట, డిసెంబర్ 1 (జనంసాక్షి):** రామన్నపేట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ నాయకులు గరిక సత్యనారాయణ సోమవారం రామన్నపేట క్లస్టర్ లో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. తన నివాసం నుంచి నామినేషన్ కేంద్రం వరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి భారీ ప్రదర్శన నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి భారీ మెజార్టీతో విజయం సాధిస్తామని ఒక ప్రకటనలో ధీమా వ్యక్తం చేశారు. నామినేషన్ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## సూర్యాపేట జిల్లా బాలికల కబడ్డీ జట్టు ఎంపిక



**కోదాడ (జనంసాక్షి):** జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో 51వ తెలంగాణ రాష్ట్ర కబడ్డీ పోటీలకు బాలికల జట్టు ఎంపిక చేయడం జరిగింది. ఎంపికైన క్రీడాకారుల వివరాలు: జి.శ్రీజా( కెప్టెన్) బి.లహరి ఎం.వైష్ణవి ఆర్.దీప్తి బి.అక్షర సిహెచ్.అమూల్య ఏం.సాహితీ టి.హర్షిత కే.కళ్యాణి పి.నందిని డి.అక్షయ ఎం.శివాని ఎన్.శ్రీలేఖఏ.దివ్య స్టాండ్ బై గా గంగోత్రి వీరికి కోచ్ గా టి రమేష్ బాబు వ్యవహరిస్తారు . ఎంపికైన క్రీడాకారులకు సూర్యాపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు అల్లం ప్రభాకర్ రెడ్డి, నామా నరసింహారావు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ శెట్టి.రామచంద్ర రావు , కోశాధికారి మాతంగి సైదులు, జాయింట్ సెక్రెటరీ టి రమేష్ బాబు, అరేంజ్మెంట్ కమిటీ కన్వీనర్ బసవయ్య, శ్రీనివాసరెడ్డి,మరియు తదితరులు పాల్గొన్నారు.

### అజిలాపురం గ్రామాన్ని

# అభివృద్ధి పథంలో నడిపిస్తా

**మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తా**

**అజిలాపురం గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తా**

**భారీ మెజార్టీతో గెలిపించండి.. రామిడి వెంకట్ రెడ్డి**



**మర్రిగూడ, డిసెంబర్ 1 (జనంసాక్షి)** అజిలాపురం గ్రామపంచాయతీని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని అజిలాపురం సర్పంచ్ గా భారీ మెజార్టీతో గెలిపించాలని రామిడి వెంకట్ రెడ్డి గ్రామ ప్రజలను కోరారు.అజిలాపురం గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అంద జేస్తామని ప్రజల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. ప్రజలతో కలిసి గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తామన్నారు. ప్రజలకు అందరికీ అందుబాటులో ఉండి సేవ చేయడానికి తాను ముందుంటానని వారు పేర్కొన్నారు. గ్రామపంచాయతీ పరిధిలోని సమస్యలను మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి గ్రామంలో మౌలిక సదుపాయాలు నీటి వ్యవస్థ, రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ ఎన్నికల్లో అజిలాపురం గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని తమకు అవకాశం ఇచ్చి ఓటు వేసి గెలిపించాలని ఎల్లప్పుడు తాను ప్రజలకు ఓటర్లకు రుణపడి ఉంటానని వారు తెలిపారు.

## మాదిరి ఎన్నికల నిర్వహణ (మాక్ పోలింగ్)

**జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మునుగోడు**



**మునుగోడు డిసెంబర్ 01(జనంసాక్షి):** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మునుగోడు యందు విద్యార్థుల చేత మాదిరి ఎన్నికల నిర్వహణ (మాక్ పోలింగ్)

మిగతా 2లో

## సర్పంచ్ ఎన్నికలకు 5 అంచెల

# పటిష్ట భద్రత

- ○ విడతలవారీగా 1500 మంది సిబ్బందితో బందోబస్తు
- ○ సమస్యలు సృష్టించే అవకాశం ఉన్న వ్యక్తుల బైండోవర్
- ○ అంతరాష్ట్ర, అంతర్ జిల్లా సరిహద్దులలో 7 చెక్ పోస్టులు జిల్లా వ్యాప్తంగా ఆకస్మిక తనిఖీలు
- ○ ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తే కఠిన చర్యలు
- ○ ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు ప్రజలు సహకరించాలి
- ○ సూర్యాపేట జిల్లా ఎస్పీ కె.నరసింహ



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** ప్రజల రక్షణకు, శాంతి భద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ అనుక్షణం పనిచేస్తుందని

మిగతా 2లో

# సింగరేణి బీఆర్ఎస్ అభ్యర్థిగా గౌసుద్దీన్

## సేవ కార్యక్రమాలే విజయానికి పునాది

**కారేపల్లి, డిసెంబర్ 01(జనంసాక్షి) :** సింగరేణి గ్రామపంచాయితీ సర్పంచ్ బీఆర్ఎస్ అభ్యర్థిగా బీఆర్ఎస్ మైనార్టీ సెల్ జిల్లా నాయకులు ఎస్.కే.గౌసుద్దీన్ రంగంలో దిగనున్నారు. సోమవారం బీఆర్ఎస్ పార్టీ సమావేశం గంగరబోయిన సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది. ఈసమావేశంలో గౌసుద్దీన్ పేరును ఇంచార్జీ దొంకెన రవీందర్ ప్రకటించగా అందరు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈసందర్భంగా గౌసుద్దీన్ మాట్లాడుతూ తనను సర్పంచ్ అభ్యర్థిగా ఎంపిక చేసిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. సింగరేణి గ్రామపంచాయతీలో కరోనా సమయం నుండి నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తాను చేసిన సేవా కార్యక్రమాలేతన విజయానికి పునాదిగా మారతాయనే ఆశాభావం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలోమాజీ ఉపసర్పంచ్ మడికొండ నాగేశ్వరరావు, మాజీ వార్డు సభ్యులు బట్టు సుజాత, తొగరు రమేష్, బోగిళ్ల వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ నాయకులు సోమందులనాగరాజు, ఖలీలుల్లాఖాన్, పేర్ని వెంకటేశ్వర్లు, పాలిక వీరస్వామి, చింతల సంపత్, జడల కళ్యాన్, చందునాయక్, పిల్లి వెంకటేశ్వర్లు, కొనకండ్ల శ్రీకాంత్, గంగరబోయిన మురళీ, ఉడుతల సంపత్, పోతు రాములు, దామెర్ల నాగరాజు, కాకాటి సాయి, బానోత్ బిక్షపతి, నందనూరి సురేష్, పిట్టల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# మాదిరి ఎన్నికల నిర్వహణ (మాక్ పోలింగ్)

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మునుగోడు

కార్యక్రమం పాఠశాల అధ్యాపక బృందం నిర్వహించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికల నిర్వహణ విధానాలను విద్యార్థి దశలోనే అవగాహన కొరకు పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల బాలుర ప్రతినిధి పదవికి,బాలికల ప్రతినిధి పదవికి ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికలలో ముఖ్య ఎన్నికల నిర్వహణ అధికారి(ఆర్ ఓ)గా పదవ తరగతి విద్యార్థి విజయ్ కుమార్.ఏ ఆర్ ఓ గా పూజ ఎన్నికలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులచే ఓటు ఎలా వేయాలి అనే పద్ధతిని స్పష్టంగా వివరించిన పాఠశాల అధ్యాపక బృందం. ఓటింగ్ తర్వాత పాఠశాల బాలుర ప్రతినిధిగా పందుల శివ, బాలికల ప్రతినిధిగా జిట్టగొని సహస్ర ఎన్నికైనారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే. బాల ప్రసాద్,పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




# అన్ని వర్గాల ప్రజలకు టీవీఎస్ సేవలు చేరువ కావాలి

**సూర్యాపేట(జనంసాక్షి) :** అన్ని వర్గాల ప్రజలకు చేరువయ్యేలా టీవీఎస్ కంపెనీ వారి సేవలను అందించాలని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్ అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలోని లక్ష్మీసాయి టీవీఎస్ షో రూమ్ లో టీవీఎస్ కంపెనీ వారి నూతన స్కూటర్ ఎన్‌టార్క్ 150సీసీ లో రెండు మోడల్ స్కూటర్లను వారు ఆవిష్కరించి మాట్లాడారు.టీవీఎస్ కంపెనీ వారి వివిధ రకాల బైక్స్, స్కూటర్లు మంచి ప్రజాదరణ పొందాయని అన్నారు.వినియోగదారులకు ఉత్తమ సేవలను అందించి వారి మన్ననలు పొందాలని అన్నారు.అనంతరం టీవీఎస్ కంపెనీ టీఎం రవితేజ, లక్ష్మీసాయి టీవీఎస్ షో రూమ్ నిర్వాహకులు కర్నాటి నాగేశ్వరరావు మాట్లాడుతూ టీవీఎస్ ఎన్‌టార్క్ స్కూటర్‌లో శక్తివంతమైన 150 సీసీ ఇంజిన్, లేటెస్ట్ అధునాతన ఫీచర్లు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుధా బ్యాంక్ వైస్ చైర్మన్ కక్కిరేని చంద్రశేఖర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండీ.అంజద్ అలి, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ బైరు శైలేందేర్ గౌడ్, శ్రీదండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగేళ్ళ కరుణాకర్ రెడ్డి, పబ్లిక్ క్లబ్ ఈసీ మెంబర్ రాచకొండ శ్రీనివాస్, లక్ష్మీ సాయి టీవీఎస్ షోరూం నిర్వాహకులు కర్నాటి నాగేశ్వరావు, లక్ష్మీ నాగవాణి, షోరూం ఇంచార్జ్ పూర్ణచందర్, అసిస్టెంట్ మేనేజర్ శివ, సేల్స్ మేనేజర్ విజయలక్ష్మి, సిబ్బంది బాలు, ధరణి, అనూష, స్రవంతి, అయోషా తదితరులు పాల్గొన్నారు.



# వినియోగదారుల మన్ననలు పొందాలి

**సూర్యాపేట(జనంసాక్షి):** వినియోగదారుల మన్ననలు పొందినప్పుడే ఏ వ్యాపారమైన అభివృద్ధి చెందుతుందని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలోని పీఎస్ఆర్ సెంటర్ సమీపంలో ఈశ్వర్ థియేటర్ ఎదురుగా ఆల్దాస్ నాగార్జున గౌడ్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ది తెలంగాణ కట్స్ ను వారు ప్రారంభించి మాట్లాడారు.వినియోగదారులకు నాణ్యమైన సేవలను అందించి వ్యాపారంలో రాణించాలని అన్నారు.యువత వ్యాపార రంగంలో రాణిస్తూ ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు బైరు శైలేందర్, పోలగాని బాలు గౌడ్, దండుమైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగెళ్ల కరుణాకర్ రెడ్డి, నిర్వాహకులు ఆల్దాస్ నాగార్జున గౌడ్,సోహెల్, మాద నవీన్, కిరణ్, వెంకట సంజయ్, పవన్, రమేష్, రెహమాన్, అఖిల్, బంటి, శ్రీనివాస్, రామకృష్ణ, అజ్జు తదితరులు పాల్గొన్నారు.



# ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం

## విద్యార్థులకు అవగాహన కల్పించిన ప్రిన్సిపల్ డాక్టర్ హరిప్రియ

## గిరిజన గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం



**దేవరకొండ, డిసెంబర్ 01(జనంసాక్షి)** దేవరకొండ పట్టణంలోని తెలంగాణ గిరిజన గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం హరిప్రియ ఆధ్వర్యంలో సోమవారం ప్రపంచ ఎయిడ్స్ దే దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా విద్యార్థులకు ఎయిడ్స్ పై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన ఉపన్యాసం పోటీలు, ర్యాలీ నిర్వహించారు. హెచ్ఐవిపై అవగాహన పెంచేందుకు, బాధితులపై వివక్షను రూపుమా పేందుకు, నేడు పలుచోట్ల అవగాహన ర్యాలీలు నిర్వహిస్తున్నారని అందులో భాగంగానే కళాశాలలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నా మని విద్యార్థులుగా దీనిపై అవగాహన పెంచుకొని మన పొరుగు ప్రాంతా లలో కూడా నిరక్షరాస్యులకు అవగాహన కల్పించాలని సూచించారు. వైస్ ప్రిన్సిపల్, ఎన్ఎస్ఎస్, ఎన్ ఎస్ ఎస్ యూనిట్ I, యి లైఫ్ సైన్స్ డిపార్ట్మెంట్ విద్యార్థినీలు లైఫ్ సైన్స్ అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# సర్పంచ్ ఎన్నికలకు 5 అంచెల పటిష్ట భద్రత

జిల్లా ఎస్పీ కె.నరసింహ సోమవారం ఒక ప్రకటనలో అన్నారు.సర్పంచ్ ఎన్నికల సందర్భంగా అమలులోకి వచ్చిన మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ గ్రామ పంచాయితీ ఎన్నికలు–2025 దృష్ట్యా పోలీస్ శాఖ ప్రణాళికతో పటిష్ఠంగా ఎన్నికల నియమావళి అమలుకు నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. జిల్లాలో ప్రతి ఒక్కరు ఎన్నికల కోడ్ నియమావళిని దృష్టిలో ఉంచుకుని జాగ్రత్తగా ఉండాలన్నారు. ప్రతిఒక్కరు ఎన్నికల కోడ్ నియమావళిని పాటించాలని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ఎన్నికలు చాలా కీలకం, ఒక పండుగలా జరగాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహణకు పోలీసు శాఖ ప్రణాళికతో పని చేస్తుందన్నారు.ప్రజలు వారి ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించు కోవడానికి జిల్లా పోలీసు పూర్తి రక్షణను కల్పిస్తుందని తెలిపారు.ఎన్నికల కోడ్ నియమావళిని ఉల్లంఘించిన, అతిక్రమించిన, ప్రజల జీవన విధానానికి, భద్రతకు భంగం కలిగించిన చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. ఎన్నికల కోడ్ ఉల్లంగిస్తూ అలవాటుగా నేరాలకు పాల్పడితే పిడి యాక్ట్ నమోదు చేస్తామని, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడం కోసం సమస్యాత్మక గ్రామాలుగా గుర్తించిన గ్రామాలలో పోలీస్ సిబ్బంది నిత్యం తిరుగుతూ ప్రజలకు ఎన్నికల నియమనిబంధనలు పట్ల అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.ఎన్నికల నిర్వహణ కోసం పోలీస్ శాఖ తీసుకుంటున్న చర్యల గురించి నియమావళి గురించి ప్రజలకు అర్థ మయ్యేలా వివరిస్తూ చైతన్య పరుస్తున్నా మన్నారు. ఎవరైనా సమస్యలు సృష్టిస్తే అలాంటి వారు భవిష్యత్తులో ఇబ్బంది ఎదుర్కొంటారని, అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. బైండోవర్ నిబంధనల గురించి ప్రజలకు వివరిస్తున్నట్లు తెలిపారు. గతంలో నేరాలకు పాల్పడ్డ వారిని, సమస్యలు సృష్టించే అవకాశం ఉన్న వారిని గుర్తించి మరలా ఎలాంటి నేరాలకు పాల్పడమని, సమస్యలు సృష్టించమని ముందస్తు పూచీకత్తుతో రెండు లక్షల నుండి ఐదు లక్షల వరకు బైండోవర్ చేస్తున్నామన్నారు.జిల్లా పోలీసు కళాబృందం సమస్యల గ్రామాల్లో ఎన్నికల నియమావళి పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు.ప్రలోభాలు, అక్రమ రవాణాపై నిఘా ఉంచామన్నారు. అంతరాష్ట్ర, అంతర్ జిల్లా సరిహద్దుతో 7 చెక్ పోస్టులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.జిల్లాలో 23 మండలాల్లో మూడు విడతల్లో జరగనున్న ఎన్నికలకు ప్రతి విడుతకు 1500 మంది పోలీస్ సిబ్బంది విధులు నిర్వర్తిస్తారన్నారు. వీరిలో రూట్ మొబైల్స్, ఎస్పీ ఆధ్వర్యంలో స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్, డీఎస్పీ ఆధ్వర్యంలో స్ట్రైకింగ్ కోర్స్, వంద మీటర్ల పరిధిలో సిబ్బంది పోలింగ్ బూతుల వద్ద సిబ్బంది, ఎన్నికల నామినేషన్ కేంద్రాల వద్ద సిబ్బంది విధుల్లో అప్రమత్తంగా ఉండి ఎన్నికల నిర్వహణను సజావుగా నిర్వర్తించడం జరుగుతుందన్నారు.50 కేసుల్లో రూ4.50 లక్షల విలువైన 590 లీటర్లు అక్రమ మద్యం సీజ్, 50 లీటర్లు బెల్లం పానకం నిర్వీర్యం చేసినట్లు తెలిపారు. లైసెన్స్ డ్ ఆయుధాలు 31 తాత్కాలిక స్వాధీనం, 122 కేసుల్లో 291 మంది బైండోవర్ చేశామన్నారు.మొదటి విడత 159 గ్రామాల్లో ఎన్నికల జరగనుండగా 47 సమస్యాత్మక గ్రామాలుగా, రెండవ విడతలో181 గ్రామాలకు గాను 65 గ్రామాలు సమస్యాత్మక గ్రామాలు, మూడవ విడతలో 146 గ్రామాలకు ఎన్నికలు ఉండగా 58 గ్రామాలు సమస్యాత్మక గ్రామాలుగా గుర్తించామని తెలిపారు.

మొదటి విడత రూట్ మొబైల్స్ – 58,
రెండవ విడత రూట్ మొబైల్స్ – 47,
మూడవ విడత రూట్ మొబైల్స్ – 45,ఎస్ఎస్ టీలు – 4, ఎంసీసీ– 23, ఎఫ్ఎస్టీ – 23 పోలీస్ స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ – 18 విధుల్లో ఉన్నట్లు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులనే గెలిపించాలి

## రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులనే గెలిపించాలని రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ, ప్రజాపాలనతో అనేక అభివృద్ధి,సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్లే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు.రాష్ట్రంలో పారదర్శక ప్రజాపాలన సాగుతుందన్నారు.గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో పేదలను విస్మరించారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పేదల జీవితాల్లో వెలుగులు నింపేలా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగంగా జరుగుతుందని తెలిపారు.రైతు రుణమాఫీ,సన్న వడ్లకు బోనస్, పంటలకు మద్దతు ధర,ఉద్యోగాల భర్తీ వంటి సంక్షేమ కార్యక్రమాలను వేగంగా అమలు చేస్తుందని చెప్పారు.కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీలో నిలబడిన ప్రతి అభ్యర్థిని ఏకగ్రీవం చేయాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, పార్టీ నాయకులు డాక్టర్ పూర రామ్మూర్తి యాదవ్, వెలుగు వెంకన్న, జ్యోతి కరుణాకర్, ఫరూక్, వల్దాసు దేవేందర్, నేరెళ్ల వేణుమాధవ్, బైరబోయిన శ్రీనివాస్, సైదిరెడ్డి, బానాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.





# వృత్తి నిబద్ధతతో సేవలందించిన నోముల నర్సింహయ్యకు ఘన నివాళులు

**హాలియా, డిసెంబర్ 1 జనంసాక్షి:** నిడమానూరు మండలం వేంపాడ్ స్టేజీ వద్ద దివంగత నేత, శాసనసభ్యుడు నోముల నర్సింహయ్య 5వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్, నోముల లక్ష్మి పూలమాలలు అర్పించి నివాళులు సమర్పించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ ఆప్కాబ్ చైర్మన్ యడవెల్లి విజేందర్ రెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్, రాష్ట్ర నాయకులు సాదం సంపత్ కుమార్ పాల్గొన్నారు.నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, ఉద్యమకారులు, మహిళా నాయకులు, కార్యాకర్తలు, నోముల అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# అన్నదాన కార్యక్రమానికి విరాళం

## - ఎన్నారై మాలే సతీష్ రెడ్డికి ఘన సన్మానం



**హాలియా, డిసెంబర్ 1 జనంసాక్షి:** హాలియా రామాలయంలో అయ్యప్ప స్వాముల అన్నదాన కార్యక్ర మానికి విరాళం అందజేసిన ఎన్నారై మాలే సతీష్ రెడ్డిని హాలియా సీఐ దేవి రెడ్డి సతీష్ రెడ్డి, ఎస్ఐ బండి సాయి ప్రశాంత్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి శాలువాలతో ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో గురుస్వామి మేడేపల్లి మోహన్ రావు, వర్గాల సుధాకర్ రెడ్డి, రిమ్మలపూడి రామకృష్ణ, ఆంజనేయులు, మంద నర్సిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మద్యం దుకాణాలను ప్రశాంతంగా నడుపుకోవాలి

- నూతన మద్యం దుకాణాన్ని ప్రారంభించిన మద్యం షాప్ టెండర్‌ను దక్కించుకున్న గిరిజన యువకుడు పండితాపురం వాసి నాగరాజు
- రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రాంరెడ్డి గోపాల రెడ్డి



**కామేపల్లి,డిసెంబర్ 1 (జనంసాక్షి):** ఇటీవల ఎక్సైజ్ శాఖ వారు నిర్వహించిన టెండర్ లో డ్రా ద్వారా మద్యం దుకాణాలను దక్కించుకున్న సంగతి పాఠకులకు ఇదితమే కామేపల్లి క్రాస్ రోడ్‌లో గల మద్యం దుకాణానికి కామేపల్లి మండలం పండితాపురం గ్రామా నికి చెందిన బాధావత్ నాగరాజు ఎంపికయ్యారు. డిసెంబర్ ఒకటో తారీకు నుండి కొత్తగా మద్యం దుకాణాలను ప్రారంభించే నేపథ్యం లో సోమవారం నాడు తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రాంండ్డి గోపాల్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి జిల్లా డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్, టిపిసిసి మెంబర్ పుచ్చ కాయల వీరభద్రంప్రారంభించారు. ఈ సందర్భంగా రిబ్బన్ కత్తిరించి మద్యం దుకాణాన్ని ప్రారంభించిన అనంతరం రాంరెడ్డి మాట్లాడుతూ మద్యం దుకాణాలను ప్రశాంతంగా నడుపుకోవాలని,మద్యం సేవించిన వారు కొద్దిగా ఇబ్బంది పెట్టి నప్పటికీ దుకాణ యజమాని సహనంతో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాలోత్ హా ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాలోత్ భవుసింగ్ జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ పతే మహమ్మద్,తోటకూరి శివయ్య, పుచ్చకాయల వెంకటేశ్వర్లు,చిత్తారు సింహాద్రి యాదవ్ లోడిగ వెంకన్న యాదవ్ అంతోటి అచ్చయ్య, రాంరెడ్డి జగన్నాథరెడ్డి,గబ్రు నాయక్, బొడ్డు లక్ష్మీనారాయణ, బానోతు నరసింహ నాయక్ మేకపోతుల మహేష్, జక్కంపూడి వెంకటేశ్వర్లు, మేకల మల్లికార్జునరావు ఎస్.కె రబ్బానీ పాషా ధరావత్ లాలు, ముత్త బోయిన రామ్మూర్తి చల్ల మల్లయ్య,అరిపిన్ని అశోక్,బట్టు శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# కాలనీ అభివృద్ధి కోసం పారదర్శకంగా పనిచేస్తాం

## మైత్రి కుటీర్ కాలనీ అధ్యక్ష కార్యదర్శులు ఎడ్ల నరేందర్ రెడ్డి, సుద్దాల ఎల్లయ్య





**రామన్నపేట,డిసెంబరు 1 (జనంసాక్షి):** కాలనీ అభివృద్ధి కోసం వాసులందరి సహకారంతో పారదర్శకంగా, సమగ్రమైన అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని మైత్రి కుటీర్ గేటెడ్ కమ్యూనిటీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులుగా నూతనంగా ఎన్నికైన ఎడ్ల నరేందర్ రెడ్డి,సుద్దాల ఎల్లయ్య తెలిపారు. ఆదివారం స్థానిక కమ్యూనిటీ హాల్లో వార్షిక ఎన్నికలు విజయవంతంగా నిర్వహించారు. గౌరవ అధ్యక్షులుగా మేక మహేందర్ రెడ్డి, కోశాధికారిగా విన్నుకోట రామ్మోహన్ రావు, మెంబర్స్ గా ఎం. రవీందర్ రెడ్డి,పవన్ నాయక్, సూర్య నారాయణ రాజు (చిన్న రాజు),నరసింహ రావు,రంగా రెడ్డి,ఉప్పల వెంకటేశ్వర్లు,నాగ మురళి కృష్ణ,నల్లాన నిర్మల్ కుమార్ ,వీర ప్రసాద్,వెంబడి వెంకటేశ్వర రావు ,రవీందర్ వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు.



అనుముల మండలం ఇబ్రహీంపేట సర్పంచ్ అభ్యర్థిగా ఎడవల్లి వంశీ కృష్ణారెడ్డి సోమవారం నాడు నామినేషన్ దాఖలు చేశారు

జనం సాక్షి , హాలియా

# చౌటుప్పల్ చేరుకున్న పాదయాత్ర

**10 వేల కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ తక్షణమే విడుదల చెయ్యాలి**

**యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు రాకేష్ దత్త**



**ఖమ్మం ,డిసెంబర్ 01 (జనంసాక్షి)**
చౌటుప్పల్ చేరుకున్న పాదయాత్ర పెండింగ్ లో ఉన్న 10 వేల కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు రాకేష్ దత్త ఖమ్మం నుంచి హైదరాబాద్ వరకు చేస్తున్న పాదయాత్రలో భాగంగా 15 వ రోజు అయిన ఈ రోజు భువనగిరి జిల్లా చౌటుప్పల్ వరకు చేరుకోవడం జరిగింది. చౌటుప్పల్ లో దాదాపు 300 మంది విద్యార్థులతో కలిసి చిన్న కొండూరు రోడ్ గాంధీ పార్క్ నుంచి బస్టాండ్ చౌరస్తా వరకు పట్టణంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాకేష్ దత్త మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వెంటనే ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయాలని లేని పక్షంలో విద్యార్థుల సర్టిఫికెట్ లు మంజూరు చేయాలని జీవో విడుదల చేయాలని , అలాగే మహిళలకు ఫ్రీ బస్ కాదు , ఫీజు రీయింబర్స్ మెంట్ కావాలి అని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఖమ్మం బీసీ టౌన్ ప్రెసిడెంట్ గోనె శ్రీ శ్రీ , విద్యార్థి నాయకుడు ముదిగొండ పవన్ , జక్కుల రాజేష్ , సాయి వినయ్ , భాషాబోయిన ఉపేందర్ రోహిత్ , యువరాజు విద్యార్థి సంఘం నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా భగవద్గీత జయంతి ఉత్సవాలు

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
భగవద్గీత జయంతి ఉత్సవాలను జిల్లా కేంద్రంలోని భగవద్గీత మందిరంలో దేవాలయాలు, ధార్మిక సంస్థల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు.గీతా మందిరం నిర్వాహకులు మొరిశెట్టి రామ్మూర్తి జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైన ఈ ఉత్సవాల్లో శ్రీకృష్ణ భగవానునికి విశేష పూజలతో పాటు మందలాదిమంది భక్తులు పాల్గొని భగవద్గీతలోనే మొత్తం 18 అధ్యాయాలు సామూహికంగా భక్తిశ్రద్ధలతో పారాయణం చేశారు.ఈ సందర్భంగా ఐక్యవేదిక కోకన్వీనర్ నాగవెళ్ళి ప్రభాకర్ మాట్లాడుతూ భగవద్గీత మత గ్రంథం కాదని సర్వ మానవాళిని ఉద్ధరించే అపూర్వ వ్యక్తిత్వ వికాస గ్రంథం అని పేర్కొన్నారు. గీతాజయంతి సందర్భంగా శనివారం వరకు ప్రతిరోజు ఉదయం, సాయంత్రం పట్టణంలోని అన్ని దేవాలయాలలో వందలాది మంది భక్తులతో పారాయణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.డిసెంబర్ 7న రవి మహల్ లో వెయ్యి మంది భక్తులతో నిర్వహించే సామూహిక భగవద్గీత పారాయణం సహస్రగళ గీతార్చన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో పర్వతం శ్రీధర్ కుమార్, కందగట్ల రామకృష్ణ, కమటాల వెంకటేశ్వర్లు, నామిరెడ్డి సత్తిరెడ్డి ,భూపతి వెంకన్న, కుక్కడపు కృష్ణమూర్తి , కక్కిరేని కేదారీశ్వరి, వనపర్తి సువర్ణ లక్ష్మి ,బోనగిరి పుణ్యావతి తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఆపన్న హస్తం

**○ జిల్లా డీసీసీబీ డైరెక్టర్ దొంగరి వెంకటేశ్వర్లు**

**○ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి**



**హుజుర్ నగర్, డిసెంబర్ 1 (జనంసాక్షి):**
ఆపద సమయంలో సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు ఆపన్న హస్తంలా ఉపయోగపడుతుందని డీసీసీబీ డైరెక్టర్ దొంగరి వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి అన్నారు. సోమవారం హుజూర్ నగర్ పట్టణంలోని సీతారాం నగర్ 25వార్డ్ కు చెందిన బంటు లక్ష్మి సీఎం రిలీఫ్ ఫండ్ కొరకు దరఖాస్తు చేసుకోగా రూ.17,500 రూపాయల చెక్ ను సోమవారం జిల్లా డీసీసీబీ డైరెక్టర్ దొంగరి వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి లు లబ్ధిదారురాలికి చెక్కును అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరవాత వైద్య అవసరం ఉండి వైద్యం చేయించుకున్న నిరుపేదలకు సీఎం రీలీఫ్ ఫండ్ ఆపన్న హస్తం అయ్యిందనీ, పేద ప్రజలకు వరంలా మారింది అని, గత పాలకులు పేద ప్రజలకు సంబంధించిన చెక్కుల విషయంలో కూడా అవకతవకలు చేశారని ఆరోపించారు. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నిష్పక్షపాతంగా నిరుపేదలకు తక్షణమే సీఎం రిలీఫ్ ఫండ్ అందజేస్తున్నదని, మూడో విడతలో హుజూర్ నగర్ నియోజకవర్గంలో జరగనున్న గ్రామపంచాయతీ ఎలక్షన్లలో కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులను అన్ని గ్రామ పంచాయతీలలో గెలిపించుకొని క్వీన్ సీప్ చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ 25 వ వార్డు ఇంచార్జ్ సులువ.చంద్రశేఖర్, హుజూర్ నగర్ ఉత్తమ్ సోషల్ మీడియా ఇంచార్జి దగ్గుపాటి బాబురావు, బంటు సతీష్, మాదాసు శశి, సైదా తదితరులు పాల్గొన్నారు.



## ఇల్లందు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన డిసిసి అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న

**టేకులపల్లి,డిసెంబర్ 1(జనంసాక్షి):** నూతనంగా నియమితులైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు(డిసిసి) తోట దేవి ప్రసన్న, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యను కోయగూడెంలోని వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కనకయ్య డిసిసిఅధ్యక్షురాలు దేవి ప్రసన్నను శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుజాతనగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, టేకులపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు భూక్య దేవా నాయక్, జిల్లా మహిళా కాంగ్రెస్ నాయకురాలు బండ్ల రజిని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గ్రామాధ్యక్షుడితో సహా పలువురు బీఆర్ఎస్‌లో చేరిక



**హాలియా, డిసెంబర్ 1 జనంసాక్షి:** హాలియా పట్టణంలో నోముల భగత్ కుమార్ నివాసంలో నిడమనూరు మండలం ఊట్కూరు గ్రామానికి చెందిన కరుడు కట్టిన కాంగ్రెస్ నాయకుడు, గ్రామ శాఖ అధ్యక్షుడు నర్సింగ్ నర్సింహా కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్‌లో చేరారు. నాగార్జునసాగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ సమక్షంలో చేరిక కార్యక్రమం జరిగింది.వీరితో పాటు బోల్లేపల్లి రవి, నర్సింగ్ నగేష్, నర్సింగ్ అభినాష్, జక్కల లింగస్వామి, పట్నం సైదులు, నర్సింగ్ రామలింగం బీఆర్ఎస్‌లో చేరారు. చేరిన వారిని గులాబీ కండువాలు కప్పి పార్టీబలో ఆహ్వానించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీటీ బత్తిని నరేందర్, పిఎసిఎస్ డైరెక్టర్ కేశబోయినా జానయ్య గౌడ్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు బొల్లెపల్లి రామయ్య, మాజీ మార్కెట్ డైరెక్టర్ నర్సింగ్ లచయ్య, నర్సింగ్ రవి, పాములూరి నర్సింహా చారి, బత్తిని నర్సింహా, బత్తిని ప్రవీణ్, నర్సింగ్ రామలింగం, కురువేటి నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణం ఉన్నంతవరకు నిరుపేదలకు సేవ చేస్తాం

**○గాంధీజీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ కోడి శ్రీనివాసులు**

**○గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 24వ నెల సరుకుల పంపిణీ**



**చండూరు మండలం డిసెంబర్ 1 (జనంసాక్షి):**
రెండు సంవత్సరముల వరకు ప్రతినెల 30 మంది నిరుపేదలకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల విలువ చేసే నిత్యావసర సరుకుల పంపిణీ చేయాలనే లక్ష్యంతో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాస్ దంపతులు 2024వ సంవత్సరం జనవరి నెల ఒకటో తేదీన ప్రారంభించిన గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో “నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ” కార్యక్రమం సోమవారం రోజు స్థానిక గాంధీజీ విద్యాసంస్థల యందు 24వ నెల నిత్యావసర సరుకులను పంపిణీ చేయడం జరిగింది. వీళ్ళందరికీ రెండు సంవత్సరములు నిత్యావసర సరుకులు ఇస్తామని గతంలో చెప్పిన ప్రకారంగా ఈరోజుతో రెండు సంవత్సరములు పూర్తయినది కానీ, ఈ 30 మంది నిరుపేదలు ఇంకా కొంతకాలం మాకు నిత్యవసర సరుకులు ఇవ్వాలని డాక్టర్ కోడి శ్రీనివాసులకు కోరగా మరో ఆరు నెలలు ఈ సరుకుల పంపిణీ మీకు అందజేస్తానని తెలియజేశారు.ఈ సందర్భంగా గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ... మా జీవితం ఉన్నంతవరకు గాంధీజీ ఫౌండేషన్ ద్వారా నిరుపేదలకు ఉచిత నిత్యావసర సరుకుల పంపిణీ తో పాటు మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తూ... సమాజంలో ఆదర్శవంతంగా జీవిస్తామని నిత్యావసర సరుకులు అందుకుంటున్న పేదలు మీరిచ్చే సరుకులు నెల రోజులు సరిపోతున్నాయని, ఆ సరుకులతో వంటలు చేసుకుని తింటూ, ఆరోగ్యంగా జీవిస్తున్నామని ఆనందభాష్పాలతో తెలియజేస్తున్నారని, నిరుపేదల కండ్లల్లో ఆనందాన్ని చూడడమే గాంధీజీ ఫౌండేషన్ లక్ష్యమని అన్నారు. గాంధీజీ ఫౌండేషన్ పేదల పక్షపాతి అని, ప్రాణం ఉన్నంత వరకు నిరుపేదలకు సేవ చేస్తూనే ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ భార్గవ్, పులిపాటి రాధిక, కందుల కృష్ణయ్య, పాలకూరి కిరణ్, ఆనంద్, నజీర్, వెంకటేశ్వర్లు, యాలాద్రి, కోటేష్, బోడ యాదయ్య, వెంకన్న, బోడ సాయిరామ్, ప్రేమ్ కుమార్, బుషిపాక యాదగిరి, ఆంజనేయులు, లింగస్వామి, చంద్రశేఖర్, గిరి, నాగరాజు, బోడ విజయ్,గోపి తదితరులు పాల్గొన్నారు.

# టేకులపల్లి మండలంలో 312 పోలింగ్ స్టేషన్లు

## విలేకరుల సమావేశంలో ఎంపీడీఓ మల్లీశ్వరి



**టేకులపల్లి, డిసెంబర్ 1 (జనంసాక్షి):** టేకులపల్లి మండలంలో పంచాయతీ ఎన్నికలు మూడో విడతలో జరగనున్నాయని, మండలంలోని 36 గ్రామపంచాయతీలకు గాను 312 పోలింగ్ స్టేషన్ల ను ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఎంపీడీఓ మల్లేశ్వరి తెలిపారు.మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల వివరాలు వెల్లడించారు. మండలంలో మొత్తం 36 గ్రామ పంచాయతీలు ఉండగా ఈ నెల 3 నుంచి నామినేషన్ల ప్రక్రియ నోటిఫికేషన్తో మొదలవుతుం దన్నారు. 9 నామినేషన్ కేంద్రాలు ఏర్పాటు చేశామని, బద్దుతాండాలో బద్దుతాండ, కుంటల్ల, ఎర్రాయిగూడెం, పెట్రాం చెలక, బోడులో రామచంద్రునిపేట, మొక్కంపాడు, బోడు, కొప్పురాయి, బర్లగూడెం, చుక్కలబోడులో కోయగూడెం, చుక్కలబోడు, మద్రాసుతండ, గంగారంలో కిష్టారం, లచ్చగూడెం, చింతోనిచెల్క, మెల్లమడుగు, గంగారం, గొల్లపల్లిలో కొత్తతండా జి, బిల్లుడుతండా, గొల్లపల్లి, శంభునిగూడెం, చంద్రుతండా, రాంపురంలో ప్రేగాళ్లపాడు, కొత్తతండా పీ, రాంపురం, తడికలపూడి, తావుర్యతండా, టేకులపల్లిలో టేకులపల్లి, దాసుతండ, గోల్యాతండా, ముత్యాలంపాడు క్రాస్ రోడ్డులో సులానగర్, చింతలంక, ముత్యాలంపాడు క్రాస్ రోడ్, ఎంపీడీఓ కార్యాలయంలో తొమ్మిదో మైలతండా, రోళ్లపాడు, బేతంపూడి పంచాయతీ నామినేషన్లు స్వీకరిస్తార న్నారు. కుల ధృవీకరణ లేకుంటే గెజిటెడ్ అధికారి సంతకంతో ఫారం3తో నామినేషన్ వేయొచ్చన్నారు. 38 పోలింగ్ లొకేషన్లు ఉండగా, టేకులపల్లిలో రెండు, దాసుతండలో రెండు ఉన్నాయన్నారు. 312 పోలింగ్ కేంద్రాలలో 98 క్రిటికల్, 20 సెన్సిటివ్, 16 ఎల్ డబ్ల్యూ కేంద్రాలు ఉన్నాయని, మిగతాయి సాధారణ కేంద్రాలన్నారు. తక్కువ ఓటర్లు ఉన్న పంచాయతీ మేళ్లమడుగు కాగా, ఎక్కువ ఓటర్లు కోయగూడెం పంచాయతీలో ఉన్నారన్నారు. నామినేషన్ వేసేందుకు అభ్యర్థితో పాటు ముగ్గురికి మాత్రమే అనుమతి ఉందన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అందరు సహకరించాలని ఎంపీడీఓ మల్లీశ్వరి కోరారు. విలేకరుల సమావేశంలో ఎంపీఓ గణేష్ గాంధీ తదితరులు పాల్గొన్నారు.



## పెనుబల్లి పంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గా తేజవత్ సామ్రాజ్యం

**పెనుబల్లి, డిసెంబర్ 1 (జనంసాక్షి) :** పెనుబల్లి మండల కేంద్రం పెనుబల్లి గ్రామ పంచాయితీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా బిసి కాలనికి చెందినతేజవత్ సామ్రాజాన్ని ప్రకటించడం జరిగింది,సోమవారం సత్తుపల్లి ఎం ఎల్ ఏ డాక్టర్ మాట్టా రాగమయి , రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్టా దయనంద్ఆశీస్సులతో సర్పంచ్ అభ్యర్థిగా పెనుబల్లి గ్రామ కాంగ్రెస్ పార్టి నాయకులు కార్యకర్తల సమక్షంలో ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి సామ్రాజ్యం మాట్లాడుతూ సర్పంచ్ అభ్యర్దిగా నాకు అవకాశం ఇచ్చినందుకుఎం ఎల్ ఏ రాగమయి, రాష్ట్రర కాంగ్రేస్ పార్టీ నాయకులు దయానంద్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని, అలాగే నాకు మద్దతుగా నిలబడిన స్థానిక నాయకులు, పొట్లపల్లి వెంకటేశ్వరరావు, బొర్రా కోటేశ్వరరావు, చిలుకు బత్తుల చెన్నారావు, జిల్లెల్ల నరసింహ స్వామి, పెనుబల్లి గ్రామపంచాయతీ ప్రజలు, తదితర నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు.

# అవశేషాలు తగలబెడితే భూసారానికి ముప్పు

## జిల్లా వ్యవసాయ అధికారి ధనసరి పుల్లయ్య

**చింతకాని , డిసెంబర్ 01 (జనంసాక్షి)**
చింతకాని మండల పరిధిలోని వందనం గ్రామంలో రైతులకు పంట అవశేషాలు తగలబెట్టవద్దు అని జిల్లా వ్యవసాయ అధికారి ధనసారి పుల్లయ్య అవగాహన కల్పించారు భూముల్లో మేలు చేసే సూక్ష్మ క్రిములు లక్షల సంఖ్య లో ఉంటాయని, అవి ఉండటం వలన భూమిలో సేంద్రీయ పదార్థం ఏర్పడుతుందని ఒకవేళ భూముల్లో అవశేషాలు తగలబెట్టినట్లయితే సూక్ష్మ జీవులు చనిపోయి భూమి నిస్సారం అవుతుందని, రైతులు రోటావేటర్ ద్వారా అవశేషాలు కలియ దున్ని నీరు పెట్టి సూపర్ ఫాస్ఫేట్చ ల్లితే అవశేషాలు మురిగి ఎరువు తయారవుతుంది అని తెలిపారు. రైతు అవసరం అయినంత మాత్రమే ఎరువులు వాడాలని సూచించారు. ఈ సమావేశం లో మండల వ్యవసాయ అధికారి సోములపల్లి మానస, వ్యవసాయ విస్తరణ అధికారి ఆయేషా రైతులు పాల్గొన్నారు.





## బచ్చోడు లో సర్పంచ్ అభ్యర్థిగా తొలి నామినేషన్ దాఖలు చేసిన తిమ్మిడి హనుమంతరావు

**తిరుమలాయపాలెం, (జనంసాక్షి) :**
సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ( ప్రజాపంథా) ఖమ్మం జిల్లా నాయకులు తిమ్మిడి హనుమంతరావు బచ్చోడు గ్రామ సర్పంచిగా సోమవారం నాడు తొలి నామినేషన్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కి నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. తిమ్మిడి హనుమంతరావు గత 40 సంవత్సరాలుగా ప్రజా ఉద్యమాలలో అలుపెరుగని పోరాటం చేస్తూ రైతాంగ సమస్యలపై, వ్యవసాయ కూలీల సమస్యలపై, బోదకాలు సమస్యలపై, బచ్చోడు గ్రామ అభివృద్ధి కి, గ్రామం లో పేరుకుపోయిన సమస్యలపై నిరంతరం పోరాటం చేసిన గుర్తింపు కలిగిన నాయకుడు తిమ్మిడి హనుమంతరావు అని సిపిఎంఎల్ మాస్ లైన్ తిరుమలయపాలెం మండల నాయకులు ఎన్నబోయిన శ్రీనివాసరావు నామినేషన్ సందర్భంగా అన్నారు. తెలంగాణ ఉద్యమంలో రాష్ట్ర సాధించేవరకు అలుపెరుగని పోరాటం చేసిన నాయకుడనీ ప్రజలు బచ్చోడు గ్రామ సర్పంచిగా గెలిపించాలని, బచ్చోడు మండలం సాధించేవరకు పోరాటం చేస్తారని నామినేషన్ వేసిన సందర్భంగా శ్రీనివాసరావు అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ అభ్యర్థి తిమ్మిడి హనుమంతరావు. వెన్న బోయిన శ్రీనివాసరావు. అంగిరేకుల లింగయ్య. తిమ్మిడి వెంకన్న. వెన్నబోయిన రేణుక. అనంతగిరి భూమయ్య తిమ్మిడి మహేష్. అడ్వకేట్ తిమ్మిడి మురళీకృష్ణ. నవీన్. . అశ్విని. సుభద్ర. స్పందన, రఘుబాబు. తదితరులు నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### రెండవ రోజు 28 సర్పంచ్ 13 వార్డ్ మెంబర్లకు

# నామినేషన్లు దాఖలు



**చంద్రుగొండ, డిసెంబర్ 1(జనంసాక్షి ):** చంద్రుగొండ మండలంలో రెండో రోజు మండల వ్యాప్తంగా ఉన్న 14 పంచాయతీలకు గాను 28 వివిధ పార్టీల నుండి నామినేషన్ దాఖలు చేయగా 14 పంచాయతీ నుంచి 103 వార్డ్ మెంబర్లకు నామినేషన్లు దాఖలు చేశారు. చంద్రుగొండ మండలంలో 14 పంచాయతీ స్థానాలు ఉండగా, 134 వార్డు స్థానాలు ఉన్నాయి రెండవ రోజు భారీగా నామినేషన్ దాఖలు అయ్యాయి. టీఆర్ఎస్ బిజెపి కాంగ్రెస్ పార్టీల తోపాటు స్వతంత్ర అభ్యర్థుల సైతం నామినేషన్లు దాఖలు చేశారు.

### సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెడితే

# కఠిన చర్యలు

## చింతకాని సబ్-ఇన్స్పెక్టర్ వీరేందర్




**చింతకాని , డిసెంబర్ 01 (జనంసాక్షి):** సోషల్ మీడియా ద్వారా సామాజిక మాధ్యమాల్లో విద్వేషపూరిత వ్యాఖ్యలు, రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవని చింతకాని సబ్-ఇన్స్పెక్టర్ వీరేందర్ హెచ్చరించారు స్థానిక సంస్థల ఎన్నికలపై శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు ఇతరుల మనోభావాలను దెబ్బతీసే విధంగా దుష్ప్రచారం చేసే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ఏదైనా పోస్టులు, వీడియోలు, ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో షేర్ చేసినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోనున్నటలు చెప్పారు. వాట్సాప్, ఫేస్బుక్, ట్విట్టర్, ఇన్స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాల్లో ఇతరులకు హాని కలిగించవద్దన్నారు.

# అయ్యప్ప దేవాలయంలో అన్నదానం



**చౌటుప్పల్ నవంబర్ 30(జనంసాక్షి)**
పట్టణ కేంద్రంలోని శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప దేవాలయంలో నిత్యా అన్నప్రసాద వితరణ కార్యక్రమం కొనసాగుతుంది. అందులో భాగంగా కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు సుర్వి నరసింహ గౌడ్ %-%మంజుల దంపతులు వారి కుటుంబ సభ్యులు కొండూరు ప్రణయ%-% భార్గవ్, సత్యనారాయణ పద్మ, మునుకుంట్ల సత్యనారాయణ, దొనకొండ కృష్ణ, సుర్వి జగత్ కుమార్, మహేష్ లు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దేవాలయ అధ్యక్షుడు కామిశెట్టి భాస్కర్, వ్యవస్థాపక అధ్యక్షుడు బొబ్బిళ్ళ మురళి, ఉపాధ్యక్షుడు తూర్పాటి శంకర్, చింతల సాయిలు, కంచర్ల వెంకటరెడ్డి దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి సుక్క సుదర్శన్ నాగరాజు లింగేశ్వరరావు , సుధీర్, రాజశేఖర్ రెడ్డి, బాలకృష్ణ, జగన్నాథం శశికాంత్ , కృష్ణ, అనిల్ , పాండు, అంజయ్య, గణేష్, రాజేష్ ,మధుసూదన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.